## తెల్లజిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టువ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు మనస్పర్ధలు పోతాయి. పోటీపరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

## లక్ష్మీ తామర వత్తులు

ప్రధానంగా ధనాకర్షణ, అదృష్ట ప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

## అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వపరమైన పనులు అనుకూలించడానికి నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

## ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

## ఓం నమోనారాయణ వత్తులు

సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి ఆకాశం నుండి జాలు వారిన వర్షపు చినుకులు సముద్రంలోనే కలుస్తాయి. ఏ దేవునికి నమస్కరించినా అది శ్రీమన్నారాయణునికే చెందుతుంది. ఓం నమోనారాయణ అని ఒక్కసారైన జపించి స్వామికి నమస్కరించి ఓం నమోనారాయణ వత్తులతో దీపారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. విద్య, ఆరోగ్యం, వివాహం, సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. ఈ విషయాన్ని అనేక శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా చెప్పాయి. ఈ వత్తులతో దీపారాధన చేసి వైష్ణవదేవతా అనుగ్రహం పొందండి. వైష్ణవ దేవతలకు ఈ వత్తులతో దీపారాధన చేయటం చాలా మంచిది.

## నల్ల వత్తులు

శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్నవాళ్ళు ఈ వత్తులు ఉపయోగించవచ్చును. శనివారం పూజ, శని దగ్గర వెలిగించడం వలన మంచి ఫలితం ఉంటుంది. ఈ వత్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో, శ్రీ అయ్యప్ప స్వామివారి సన్నిధిలో కూడా వెలిగించవచ్చును. ఈ వత్తులు ఇంట్లోగానీ, దేవాలయాలలో గానీ ఉపయోగించవచ్చును.



## శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

ఆంజనేయుని పూజించడం వలన భూతప్రేత పిశాచ దుష్టగ్రహ పీడలు తొలగుతాయని ప్రతీతి. పనికి మాలిన భయాలు దరిచేరవు. విశేషించి శనిగ్రహ శాంతి కలుగుతుంది. కొంతమంది మంగళవారం, మరికొంతమంది శనివారం స్వామివారిని పూజించటం పరిపాటి. ఈ శని, మంగళవార విశేషాలు తెలుసుకుందాం.

శ్రీరామదూతగా హనుమంతులవారు అశోకవనంలో శోక తప్తమైన సీతమ్మవారిని చూసారు. తల్లీ శ్రీరామచంద్రుడు వస్తాడు. నీ కష్టం తీరుస్తాడని అమ్మవారికి ధైర్యం చెప్పారు. సీతమ్మవారు సంతోషించింది. అదే సమయంలో ఆంజనేయునికి అమ్మవారి పాపిటలోని సింధూరం మెరుస్తూ కనిపించింది. అమ్మా నీవు సింధూరం ధరించడానికి కారణం ఏమిటని హనుమంతుడు అడిగాడు. అందుకు సీతాదేవి " నాయనా నేను పాపిట ధరించే ఈ సింధూరం వలన నా స్వామియైన శ్రీరామచంద్రునికి క్షేమం కలుగుతుంది. అందుకనే పతివ్రతాధర్మంగా సీమంతంలో సింధూరం ధరించాను అని చెప్పింది. వెంటనే హనుమంతుని మదిలో మెరుపులాంటి ఆలోచన మెరిసింది. ఆహా ఒక్క చిటికెడు సింధూరం ధరిస్తే శ్రీరామునికి క్షేమం కలుగుతుందంటే నేను ఒంటినిండా వీడకుండా ఎప్పుడూ సింధూరం ధరించి ఉంటాను అని అనుకున్నాడు. వెంటనే ప్రక్కనే ఉన్న నువ్వుల నూనెలో పొర్లి ఒంటినిండా సింధూరం అలముకున్నాడు. శ్రీరామునిపై ఆంజనేయునికి ఉన్న భక్తి అటువంటిది. ఆంజనేయునికి సింధూరం అంటే అందుకనే అంత ప్రీతి. స్వామి వారికి సింధూరం పూయించటం వలన ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. ఈ విధంగా హనుమంతుల వారు సీతమ్మవారికి శ్రీరాముడు వస్తాడని చెప్పి, సీతాదేవికి శోకం పోగొట్టినది మంగళవారం నాడు. అందుకనే మంగళవారం ఆంజనేయుని పూజించినా, స్వామి వారికి ప్రదక్షిణలు చేసినా తీవ్రమైన కష్టాలు తీరతాయి. మంగళవారం ఉపవసించడం వలన ఋణబాధలు కూడా తీరతాయి.

శనివారం ఆంజనేయస్వామి వారి జన్మవారం. అందుకని శనివారం ఆంజనేయుని పూజించే సాంప్రదాయం ఏర్పడింది. శనివారం నాడు స్వామికి వడమాల సమర్పించడం, తమలపాకులతో పూజించడం వలన శని బాధలు తొలగుతాయి. స్వామి వారి అనుగ్రహం లభిస్తుంది. అది మంగళవారమయినా, శనివారమయినా మరి ఏ ఇతర వారాలయినా హనుమత్ పూజలో శ్రీరామనామ జపం మాత్రం తప్పక చేయాలి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## విహారయాత్రలు -విషాధ సంఘటనలు

ఈ ప్రపంచంలోని ప్రతి ప్రాణికి సన్నిహితంగా ఎప్పుడూ వెంట వెంట ఉండేది. మృత్యువు. అందుకే శాస్త్రాలు అంటున్నాయి. ప్రాణినాం నిత్యం సన్నిహితో మృత్యుఎంకో ఆనందంగా, సంబరంతో అయిన వాళ్ళతో సన్నిహితులతో కలిసి వెళ్ళేది విహారయాత్ర. ఈ విహారయాత్ర సుఖంగా ముగియాలన్నా నవగ్రహానుగ్రహం ఉండాలి. గ్రహగతులు బలంగా ఉంటేనే ఈ విహారయాత్రలకు వెళ్ళాలి. మృత్యుయోగం వేరు అర్థంతర మృత్యుయోగం వేరు. దీనినే గండం అంటారు. సాధారణంగా కాలధర్మం చెందడం వేరు. గండంలో చనిపోవడం వేరు. ఈ రెండింటికీ ఉన్న తేడా గమనించాలి. విహారయాత్రలకు, విజ్ఞాన యాత్రలకు సర్వసాధారణంగా వెళుతుంటారు. కానీ ప్రస్తుత గ్రహగతులు అందుకు అనుకూలంగా లేవు. ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా మంది మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. జయనామసంవత్సర పంచాంగంలో విహారయాత్రలు విషాధ, యాత్రలుగా పరిణమిస్తాయని కఠినమైన సవాళ్ళు ఎదురవుతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరిగింది. విద్యార్థులు, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు విహార యాత్రలకు వెళ్ళ వద్దు అని గట్టిగా చెప్పడం జరిగింది. బియాస్ నదిలో ఇంజనీరింగ్ విద్యార్థులు కొట్టుకు పోయారు. దీనినే సామూహిక మరణయోగం అంటారు. దీనికి కారకుడు రాహువు. ప్రమాదం రైలులోనో, బస్సులోనో జరిగిందనుకోండి అందులో 50 మంది మనుషులు ఉంటే వాళ్ళలో 20 మందికి అయుర్ధాయం లేక పోతే మిగిలిన 30 మందికి ఆయుర్ధాయం ఉన్నా వాళ్ళు కూడా అల్పాయుష్కులు అవుతారు. అల్పాయుష్కులతో చేరిన ఆయుర్ధాయం కలిగిన వారు కూడా అల్పాయుష్కులు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాహుగ్రహ ప్రభావాన్ని అంచనా వేసి ఎన్నో సంఘటనలు చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం కూడా గ్రహగతులు బాగా లేవు. విహారయాత్రలకు, ఈతలకు దూరంగా ఉండండి.

## ఆపద సమయంలోనయినా నిజం చెప్పాలి

ఆపద ముంచుకొచ్చినప్పుడు, అవసరం మీద పడినప్పుడు అయినా నిజం చెప్పడం అవసరం, ధర్మం కూడా. ఎప్పుడూ నిజం చెబితే మరీ మంచిది. కొంతమంది సినిమాహాలు బుకింగ్ దగ్గరకు వెళ్ళాక చెబుతారు. డబ్బులున్న చొక్కా ఇంట్లో మరచిపోయి వచ్చానురా, పర్లేదు గదా, ఇక తప్పేదేముంది క్యూలో ముందున్నవాడి జేబు ఖాళీ. ఇది అంత ప్రమాదకరం కాదు. మరోసారి సినిమాకు వెళ్ళేటప్పుడు డబ్బులున్న చొక్కా దగ్గరుండి తొడిగించి తీసుకెళ్ళవచ్చు. పెళ్ళి ఏర్పాటు చేసుకో, రెండ్రోజుల ముందు కలువు, డబ్బు సర్దుబాటు చేస్తా. పెళ్ళికి వారం ముందునుండి మాటిచ్చిన ఆ పెద్దమనిషి పత్తా ఉండడు.. ఇది ప్రమాదకరమైన అబద్ధం. నేను ఫోన్ చేసి చెప్పా. రేపు 11 గంటలకు కలెక్టర్ గారిని కలువు. పని అవుతుంది. ఎవరి దగ్గర్నుంచీ ఫోన్ రాలేదు. అసలు నీ పనేంటి? నీకేం కావాలి? కలెక్టర్ కార్యాలయంలో ఎదురయ్యే అవమానం, ఇలాంటి అబద్ధాలవల్ల, నిజం చెప్పకపోవడం వల్ల చాలా అనర్ధాలు ఏర్పడతాయి. మహాభారతంలో కూడా కర్ణుడి వల్ల చాలా అనర్థం ఏర్పడింది. కర్ణుడు చాలా శక్తివంతుడని, మహాపరాక్రమవంతుడని సయోధనుడి విశ్వాసం. “ఇది కాదనలేని నిజం”. పాండవులను వారి సైన్యాన్ని కర్ణుడు జయించగలడన్న నమ్మకంవల్లనే కురుక్షేత్ర సంగ్రామానికి సుయోధనుడు సిద్ధపడ్డాడు. విజయానికి కర్ణుడు కారకుడవుతాడన్న నమ్మకం, ఆయన పరాక్రమం మీద విశ్వాసమే యుద్ధానికి పురికొల్పింది. శ్రీకృష్ణ రాయబారానికి సైతం గండికొట్టింది. కర్ణుడు మహారథుడు, శక్తివంతుడు, ధనుర్విద్యా పారంగతుడు. దివ్యాస్త్ర ప్రయోగ సిద్ధవీరుడు, స్నేహధర్మానికి కట్టుబడినవాడు, ఆపదలో స్నేహితుని విడిచి అయినవాళ్ళతో చేతులు కలిపి అందలం ఎక్కనన్న మహాపురుషుడు, దానమే జీవిత భాగ్యంగా, ధ్యేయంగా జీవించిన ఆదర్శ పౌరాణిక పురుషుడు. అయితే ఈ మహనీయుడు నిజం చెప్పని కారణంగా అనర్ధాలు ఏర్పడినాయి.

1. భూదేవి శాపం గురించి సుయోధనునకు చెప్పలేదు.
2. కుంతికి ఇచ్చిన మాట గురించి చెప్పలేదు.
3. భార్గవరాముని శాపం కారణంగా దివ్యాస్త్రాలు సరియైన సమయంలో మరిచిపోవుట జరుగుతోందన్న చేదు నిజం చెప్పలేదు.
4. బ్రాహ్మణ శాపం వల్ల యుద్ధరంగంలో కీలక సమయంలో అపశృతి సంభవిస్తుందన్న సంగతీ చెప్పలేదు.
5. ఒకే అస్త్రాన్ని రెండుసార్లు ప్రయోగించకూడదన్న తన నియమం నాగాస్త్రానికి కూడా వర్తిస్తుందని చెప్పలేదు. తనకున్న శాపాలు చెప్పకుండా దాచాడు. తానిచ్చిన వాగ్ధానాలు బహిరంగపరచలేదు. తనను నమ్ముకొని యుద్ధానికి సమాయత్తమవుతున్న సుయోధనునికి వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యతను ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టాడు. ఆపద సమయంలో చెప్పని నిజం విలయతాండవానికి, వినాశనానికి, కురువంశ సమాధికి కారణమయింది. వంద అబద్ధాలు చెప్పి ఒక పెళ్ళి చేయవచ్చు, యుద్ధం మాత్రం చేయకూడదు. అంగరాజు శాపగ్రస్తుడని తెలిస్తే కురురాజు యుద్ధ నిర్ణయం చేసేవాడు కాదేమో!

## దొంగతనాలు - నైతిక ధర్మసూత్రాలు

F తోరణాలు కట్టిన గృహంలో దొంగతనం చేయరాదు.
F శుభకార్య ధనం దొంగలించి కార్యభగ్నం చేయరాదు.
F బాటసారులను దోచుకున్నప్పుడు దారి ఖర్చులు లేకుండా చేయరాదు.
F ఒంటరియైన స్త్రీని బెదిరించి సొమ్ము కాజేయకూడదు.
F చిన్నపిల్ల ఒంటిమీద ఉన్న ఆభరణాలు దొంగిలించరాదు.
F మంగళసూత్రములు, కాలిమెట్టెలు, నల్లపూసల హారం దొంగిలించరాదు.
F ప్రతిఘటించిన వృద్ధులను పిల్లలను, స్త్రీలను హతమార్చరాదు.
F దొంగతనంలో హత్యలకు తావుండరాదు.
F ధనము నిల్వ గలిగియుండి దొంగతనానికి బయలుదేరకూడదు.
F బంగారము, ధనము, ఈ రెండింటినీ కలిపి దోచుకోరాదు.
F వికలాంగుల ధనమును క్రూరచోరులు సైతం హరించరాదు.
F అంధుల ధనమును దొంగిలించకూడదు.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- F వృద్ధాశ్రమాలు, ప్రార్థనామందిరాలు, సత్రాలు, వైద్యశాలలు, దేవాలయాలు అనాథాశ్రమా లలో దొంగతనములు చేయరాదు.
- F 16 సంవత్సరాలలోపు వయస్సు గలిగినవారు దొంగతనం చేసినా, దొంగపనిగా ఎంచరాదు. శిక్షించరాదు.
- F తోడు వచ్చిన దొంగకు దొంగిలించిన సొత్తు వివరములు తెలియజేయాలి.
- F తోటి దొంగకు అబద్ధం చెప్పరాదు. మోసం చేయరాదు. ఇవి సాధారణ చోర ధర్మములు.

## లంచగొండులకు - ధర్మ సూత్రాలు

- F వికలాంగుల వద్ద లంచము తీసుకొనుట నిషిద్ధము.
- F పీడించి బహుమతులు గాని, లంచము గాని తీసుకొనరాదు.
- F సువర్ణం లంచంగా తీసుకోకూడదు. పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషులను పరస్పరం లంచాలు అడుగుట నిషిద్ధము.
- F ఎదుటివాళ్ళ శక్తికి మించిన ధనాన్ని లంచంగా అడగరాదు.
- F లంచము ఇచ్చి వ్యక్తిత్వమును - దేశ రహస్యములను కొనరాదు - అమ్మకూడదు.
- F ఒకే పనికి ఇద్దరి దగ్గర లంచం అడగరాదు.
- F లంచము ఇవ్వలేని వారని తెలిసి, వారికి సహాయము చేయుదునని వాగ్దానము చేయుట లంచగొండి ధర్మమునకు విరుద్ధము.
- F లంచముగా వచ్చిన ధనంలో భాగం అడుగరాదు.
- F లంచగొండులను ప్రోత్సహించి వారి ద్వారా ధనమును ప్రోగుచేసి గ్రహించుట అధర్మము.
- F మేలు చేయకుండా లంచము గ్రహించుట కూడని పని.
- F లంచముగా నిర్ణయించుకున్న ధనమును ఏ కారణము చేతనయిననూ మధ్యలో పెంచరాదు.
- F వాహనములు, బండ్లు, ఎద్దులు, జంతువులను లంచముగా గ్రహించకూడదు.
- F వయోవృద్ధులను లంచము అడుగరాదు.
- F సామూహిక నష్టం కలిగించే లంచం విసర్జించాలి. లంచము ఇచ్చు వాండ్లలో పోటీతత్వము పెంచరాదు.
- F విద్య, అన్నము, గూడు, వైద్యము, వస్త్రము, ఉపాధి, శుభకార్యములకు సంబంధించిన విషయములలో లంచము తీసుకొనుట నిషేధము.
- F లంచగొండి అని తెలిసి ఉచితముగా కార్యము చేసిపెట్టమని అడుగుట కూడా ధర్మసమ్మతము కాదు.
- F వందమంది అవినీతిపరుల మధ్యనున్న నిజాయితీపరుడు అవినీతిపరుడుగా నిరూపించ బడతాడు (కారణం 99 మంది వ్యతిరేక సాక్ష్యం చెబుతారు గనుక జనవాక్యం కర్తవ్యం.)

**పాఠకులకు మనవి :**

దొంగతనాలు, లంచాలు ఇతరత్రా సమాజ వ్యతిరిక్తమైనవి ప్రోత్సహించడం నా ఉద్దేశ్యం కాదు. ఈ రెండూ తప్పని చేసేవాళ్ళకు "మనకంటే" బాగా తెలుసు. చేసే పని తప్పు - నేరం - (దొంగతనం - లంచం). ఇలాంటి ప్రవృత్తి, సమాజంలో అధికమయింది. ఎక్కడ చూసినా లంచాల కుంభకోణాలు, దొంగతనాలు, దోపిడీలు. అవి మానలేని పక్షంలో కనీస ధర్మసూత్రాలు పాటిస్తారని వీటిని తెలియ జేయడమైనది. ఈ ధర్మసూత్రాలు తెలిసినందువల్ల అద్భుతాలు జరుగుతాయని నేను భావించడం లేదు. నా ధర్మం ప్రకారం తెలియజేశాను.

## అనుమానపు సమాజం

అనుమానం అన్నది రాకూడదు. వస్తే పోవడం కష్టం. మనం సమాజ జీవనంలో ఉన్నాం. అడివిలోగాదు. ఏది చేసినా సమాజం - చుట్టుపక్కల వాళ్ళు గమనించే అవకాశం ఉంది. ఏదైనా సందర్భంలో పుణ్యం కోసమో, కార్యజయం కొరకో, పెళ్ళి కావాలనో, ఉద్యోగం కోసమో, ఆరోగ్యం కొరకో పూజలు, జపాలు, హోమాలు వంటివి శాస్త్రకారులు సూచించినపుడు చేయడం సహజం. ఇంట్లో పూజలు పెట్టగానే ఎవరికి ఏమైందో, ఏ రోగం పుట్టిందో వారం నుండి తెగపూజలు చేస్తున్నారు అని గుసగుసలు. హోమాలు చేస్తే-ఎవరికో చేతబడి చేస్తున్నారు. బహుశా వాళ్ళ దాయాదుల గురించి అయి ఉంటుంది. వాళ్ళు పోతే ఆస్తి మొత్తం వీళ్ళకేగా! పోయిన నెల ఇట్లాగే హోమం చేశారు. వాళ్ళపై ఆఫీసర్ రోగం నొప్పి లేకుండా చచ్చాడు. ఇప్పుడు ఆస్తి కోసం-దాయాదులకు పెట్టారు పెటకం. అందుకేనండీ ఈ హోమాలకు అంత ఖర్చు పెడుతుంది. ఇదీ వరస. పూజలు పునస్కారాలు చేస్తే ఇలాంటి విమర్శలు. ఏమీ చేయనివాళ్ళను ఊరుకుంటారా అంటే అదీ లేదు. ఒక్కనాడు గుడికెళ్ళడం చూడలేదు. హుండీలో పైసా వేయరండి వాళ్ళు. దీపారాధన లేదు, భక్తి లేదు. ఎప్పుడు చూసినా టీవిలు చూడడం, తినడం, సినిమాలు, షికార్లు మనిషన్నాక కాస్తంత భక్తి, దైవం, గుడి ఏదో ఒకటి ఉండాలి. ఏమీ లేక బరితెగించారు. కలియుగ ప్రభావం అంతే. పాపం పెరిగిపోతుంది. ఇలాంటి విమర్శలు ప్రత్యక్షమవుతాయి. అన్నదానం చేస్తున్నామని కొందరు వస్తారు. మన పేటలోనే, కాలనీలోనే చేస్తున్నాం అన్నదానానికి చందా ఇవ్వండి అంటారు. ఏదో మంచి పని చేస్తున్నారని రెండు బస్తాలు బియ్యం రాసుకోమంటే సంతోషంగా బైటికి వెళ్ళి ఎంత పాపం చేసి చచ్చాడో అన్నదానం అనగానే రెండు బస్తాలు వ్రాసుకోమన్నాడు. ఇట్లాగన్నా పాపం కడుక్కోవాలని ఇలాంటి వ్యాఖ్యానాలు, విమర్శలు సంభవం. అన్నదానానికి ఇవ్వకపోతే మరోరకంగా తిడతారు. దిక్కుమాలినంత సంపాదించారు. అన్నదానానికి బస్తాబియ్యం ఇవ్వడానికి చెయ్యిరాలేదు. వంద రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. పోయేటప్పుడు ఏం కట్టుకుపోతారు. ఇట్లాంటివాళ్ళే కూటికి లేక చచ్చేది. ఈ రకంగా తిట్లు, శాపనార్థాలు, వ్యతిరేకధోరణి ఆలోచనా విధానం సమాజంలో అధికమయింది. (నెగిటివ్ థింకింగ్) ఈ నేపథ్యంలో పిల్లలకు - పండ్లు, పాలు, తినుబండారాలు, వ్రతం కొరకో, శాంతి కొరకో, పుణ్యం కోసమో చేస్తే, అందులో ఏదో కలిపి పిల్లలకు పెట్టారు. కొత్తరకం చేతబడి కాబోలు, లేక దిష్టి తీసి పిల్లలకు పెట్టారనో విమర్శలు, అనుమానాలు వస్తాయి. నేను చెప్పదలిచిందేమి

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

టంటే, అవసరార్థం పూజలు చేసినా, హోమాలు చేసినా, వ్రతాలు చేసినా, పబ్లిసిటి లేకుండా చేయడం ఉత్తమం. చేస్తుంది భగవంతుని కొరకు గనుక ఆయనకొక్కడికి తెలిస్తే ధన్యులం. అనవసరమైన వాళ్ళ కంటబడితే అనుమానాలు – శాపనార్థాలు. దైవకార్యక్రమాలు కూడా గోప్యంగానే చేసుకోవాల్సిన సామాజిక పరిస్థితులు నెలకొన్నాయని తెలియజేస్తున్నాను. నేను వ్రాసింది వాస్తవం అని భావిస్తున్నాను. ఇది నా అభిప్రాయం మాత్రమే. దశరథ మహారాజు దేశమంతా దండోరా వేయించి, యాగం చేయలేదా! ధర్మరాజు రాజసూయ యాగం చేయలేదా. ఇండియాకు వరల్డ్ కప్పు రావాలని యజ్ఞం చేయలేదా! అందరూ చేస్తే తప్పేంటి ఎవరూ ఏమీ అనుకోరు, అనుకుంటే మాత్రం నాకేంటీ అని భావించేవాళ్ళకు నా శుభాకాంక్షలు. వీటిల్లో ఏది మంచిదో మీరే నిర్ణయించుకోండి. (అవసరమైనది ఆచరించండి.)

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వివాహ భోజనం

(తప్పక చదవండి)

ఏడేడు పధ్నాలుగు లోకాలు పాలించే భగవంతుడి పెళ్ళి అంటే మాటలు కాదు కదా. స్వామివారి కళ్యాణానికి సకుటుంబ సపరివార సమేతంగా ముప్పది మూడు కోట్ల దేవతలు, హరిబ్రహ్మలు, శిష్యప్రశిష్య సమేతంగాను, సప్తఋషులతో సహా సమస్త ఋషిబృందము. ఇలా అందరూ విచ్చేస్తారు. లెక్కగట్టడం అటు ఉంచి వీరు పెళ్ళి భోజనానికి కూర్చుంటే తిరుమల నుండి శ్రీశైలం వరకు సరిపోయారు. ఇంతమంది విచ్చేసిన లోకనాయకుని పెళ్ళి విందుకు మామూలు గిన్నెలు అవి సరిపోవు కదా? పుష్కరిణిలో అన్నం, దేవతీర్థంలో కూర, పాపనాశనంలో పప్పు, కుమారధారలో భక్ష్యాలు, ఆకాశగంగలో పరమాన్నం, తుంబురతీర్థంలో చిత్రాన్నం, మిగిలిన తీర్థాలలో ఇతరత్రా వంటకాలు చేశారు. ఇంత గొప్ప వివాహ భోజనం నభూతో నభవిష్యతి. ఈ వివాహ భోజనంలో పాల్గొన్న మహనీయ మహర్షి బృందానికి, సిద్ధ, సాధ్య గణాలకు, సృష్టికర్త బ్రహ్మకు, పార్వతీ పరమేశ్వరులకు మన:పూర్వక నమస్సుమాంజలి. ఈ వ్యాసము భక్తితో ఒక్కసారైనా చదివితే ఆ పూటకు భోజనానికి ఇబ్బంది కలగదు.

## బంగారం తయారుచేయు విధానం

(తప్పక చదవండి)

ఇటీవల కాలంలో బంగారం చేయడం పెచ్చుమీరి పోయినదిగా ప్రచారములోకి వచ్చినది. ఆకులు కలపటం వంటి రసవిద్యల ద్వారా బంగారం కడ్డీలు కడ్డీలుగా చేయవచ్చని కరిగించి అమ్ముకోవచ్చని ఆశపడుతున్నారు. పరిశోధనలు చేస్తూ లక్షలు నాశనము చేస్తున్నారని వింటున్నాము. మసిబొగ్గులు తప్ప బంగారం తయారుకావడం లేదు. వేపాకులను సైతం వదలని విదేశీయులు ఇలాంటివి ఫలించే స్థితి ఉంటే అదెప్పుడో కాజేసేవారు. మనదాకా మిగిల్చేవారు కాదు. బంగారం తయారుచేసే విధానం వినడానికి, చదవడానికి, ఆసక్తికరంగా ఉంటుంది. ఫలితాలు మాత్రం చాలా నిరాశాజనకంగా ఉంటాయి. క్రమశిక్షణ బంగారం కంటే మేలైనది. క్రమశిక్షణతో బంగారం వంటి ఫలితాన్ని సాధించవచ్చు. ఇది మన చేతుల్లో పని. చట్టబద్ధమైనవి, ఆరోగ్యాన్ని, మనశ్శాంతిని, అభివృద్ధిని ఇచ్చేది, ఇంతకు మించిన బంగారం ఏముందో పరుల విద్యల కోసం ప్రాకులాడేవారు ఆలోచన చేయాలి. బంగారం తయారుచేసే ప్రక్రియలో ఉన్న బంగారం ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇది చరిత్ర చెబుతున్న నిజం. యోగి వేమనను ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. వేమన పద్యాలు బంగారం కంటే విలువైనవేగా.

## బల్లిపాటు శకునాలు – తొండపాటు శకునాలు – ఫలితాలు

(తప్పక చదవండి)

**బల్లి** శరీరం మీద ఏ భాగంలో పడినా ఎటువంటి చెడు ఫలితము లేదు. తినే పదార్థాలలోగాని, భోజనంలోగాని బల్లిపడితే ప్రమాదం. తగిన జాగ్రత్తలు అప్పుడు తీసుకోండి. తొండ శరీరంపై ఏ భాగంలో పడినా ఏ రకమైన మంచి ఫలితం గానీ, చెడు ఫలితం గానీ లేదు. తొండ కరిస్తే ప్రమాదం కావచ్చు. వైద్యుడిని సంప్రదించుట మేలు. మనల్ని అనుక్షణం ద్వేషించే వ్యక్తులు మనసులో ఏదో పెట్టుకొని అభినందన పూర్వకంగా దీవించడం, కరచాలనం చేయడం, భుజం మీద చేయి వేయడం వంటి కృత్రిమ హావభావ నటనాచార్యుల చేష్టల వల్ల కొన్ని చెడు ఫలితాలు సంభవించవచ్చు. నా సెల్‌ఫోన్ ఎప్పుడూ రిపేరు వస్తుందిరా. నీ సెల్‌ఫోన్ టాప్. అస్సలు రిపేరు రాదు. దేనికయినా పెట్టి పుట్టాలిరా. ఇక అంతే. సెల్‌ఫోన్ 24 గంటల్లో పోతుంది. ఇలాంటి వైషమ్యం గలిగిన విషమనస్కులైన వ్యక్తులు ఎదురురావడం వల్ల, వీళ్ళ దృష్టి వల్ల ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది. నిత్యం ఇలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. శకునాలు వీళ్ళని బట్టి నిర్ణయించుకోగలిగితే మేలు. పాపం బల్లులూ – తొండలూ పురుగుమందు కొడితే చచ్చిపోయేవి. చిన్న చిన్న కీటకాలను తింటూ బతికేవి. వాటివల్ల ఇబ్బందులు లేవు. విషమనస్కులై, స్నేహం నటించేవారే అసలైన శత్రువులు. వాళ్ళ వల్లనే శుభాశుభాలు నిర్ణయించాలని నా అభిప్రాయం.

## అవయవాలు అదురుట వలన ఫలితాలు ఏమిటి?

(తప్పక చదవండి)

శరీరంలో వాతం, వేడి, పైత్యం అధికంగానున్నప్పుడు లేక వాటి పాళ్ళు సక్రమంగా లేక సమతుల్యం లోపించినప్పుడు, కొన్ని తేడాలు రావడం సహజం. అప్పుడు శరీరంలోని అవయవాలు అదురుట జరుగుతుంది. కుడి కన్ను అదిరితే ఓ ఫలితం. ఎడం కన్ను అదిరితే ఓ ఫలితం ఉంటుందని శాస్త్రము. ఈ శాస్త్రం నిర్ణయించేనాటి యుగ ధర్మం పరిస్థితులు – మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరు. మనుషులలో ఉన్న ఆధ్యాత్మిక శక్తి శరీరం, మనస్సును ఆవరించి ఉండేవి. శరీరంలోని "ప్రతీ కుండలి" ఉద్దీప్తమై ఉండేది.

న్యాయానికి, ధర్మానికి, దేవుడికి దగ్గరిగా నడిచిన జీవితాలు అవి. భవిష్యత్తును కొన్ని సందర్భాలలో "అశరీరవాణి" వినిపించేది. (**ఉదా** : కంసుని మరణహేతువు అశరీరవాణి తెలియజేయుట) ఆనాటి దేశకాలమాన పరిస్థితులను అనుసరించి మనుషులకు అంతర్గతంగా ఆధ్యాత్మిక శక్తి అధికంగా ఉండేది కనుక. అవయవాలు అదురుటవలన ఫలితాలు – శాస్త్ర సమ్మతమైనది. ఆనాటి ధనుర్విద్యను కూడా ఓ ఉదాహరణకు తీసుకుంటే బాణం మనసు అనుకున్న చోటుకు వెళ్ళేది. మేఘాలు, అగ్ని వర్షాలు, వాయు వర్షాలు కురిపించేవి. ఇప్పుడు ధనుర్విద్యతో వంద మీటర్ల లక్ష్యాన్ని ఛేదించడానికి వెయ్యి రకాల అగచాట్లు

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. ధనుర్విద్య, పుట్టిన ఈ ఖండంలో ద్రోణాచార్యులవారు, వారి శిష్యుడు అర్జునుడు, మహారథుడైన కర్ణుడు పరాక్రమం చూపి ధనుర్విద్యకు, అథర్వణ వేదానికి ఎనలేని కీర్తి తెచ్చారు. ఆనాటి పరిస్థితులు ఇప్పుడున్నాయా? లేవు. ధనుర్విద్యలో (ఆర్చరీ) మన భారతఖండం వెనుకబడి ఉంది. ఇతర దేశాల వారికి మెడల్స్ వచ్చినా, వాళ్ళు ఛేధించింది వంద మీటర్లు. మహా అయితే రెండు వందల మీటర్లు. కాకపోతే దీనికి కారణం ఒక్కటే యుగధర్మం మారింది. కనుక అవయవాలు అదరటం వల్ల చెడు ఫలితాలు గాని, మంచి ఫలితాలు గాని లేవు. ఇది పైత్యవాత, పిత్త, వేడి సంబంధితమైనదిగానే గ్రహించాలి. ఆ మధ్య ఓ అమ్మాయి ఎడం కన్ను అదిరింది, మంచి సంబంధం వస్తుందని అందుబాటులో ఉన్న సంబంధాన్ని వద్దంది. మంచి సంబంధం రాలేదు. ఉన్నదీ పోయింది ఇంత వరకు పెళ్ళి కాలేదు. ఎడం కన్ను మాత్రం అదురుతూనే ఉంది. తాళ్ళూరు గ్రామంలో ఓ పెద్దమనిషి కుడి కన్ను అదిరిందని అదృష్టం కలిసి వస్తుందని పేకాటలో కూర్చున్నాడు. కళ్ళజోడు తప్ప అన్నీ పేకాటలో పోయాయి. కనుక ఇలాంటి అదురుళ్ళకు ఎలాంటి విలువ లేదు. కృషి చేసే వాళ్ళకు దైవానుగ్రహం, గ్రహస్థితి అనుకూలిస్తుంది. వాస్తవ పరిస్థితులు గమనించి నిర్ణయాలు తీసుకోండి. మేలు జరుగుతుంది.

## మాంగల్య బలం
(తప్పక చదవండి)

లక్ష్మీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు – సరస్వతీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవించరు. గౌరీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. కారణం ఆమె మాంగల్య బలం మీద నమ్మకంతోనే పరమశివుడు హాలాహలాన్ని కంఠంలో ధరించాడు. అంత గట్టి మాంగల్యబలం ఆ తల్లిది. అందుకే గౌరీపూజ పెళ్ళికి ముందు చేస్తారు. వివాహానంతరం పెళ్ళి కుమార్తెను గౌరీ సమాన మాంగల్యబల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. శుక్రవారం కన్యాదానం చేయడం, అమ్మాయికి వివాహం చేయడం తప్పు కాదు, అప్పగింతలు శుక్రవారం కూడదు. సోమవారం వివాహం వీరశైవులకు, లింగధారులకు, లింగాయతులకు, జంగమదేవరలకు నిషిద్ధం కాదు.

## కాలభైరవుడు

నమో భూతనాథం నమ్మ ప్రేతనాథం
నమ్మ కాల కాలం నమో రుండమాలం
నమ్మ కాళికా ప్రేమలోలం కరాళం
నమో భైరవం కాశిక్షేత్రపాలం

శివుని యొక్క తామస స్వరూపమే భైరవుడు. మన ప్రాంతంలో ఈ కాలభైరవ ఆరాధన చాలా తక్కువ. చాలా మందికి ఉపాసన తెలియక ఈ ఉపాసనను వివిధ రకాలుగా ఊహించు కొని ఈ స్వామి ఆరాధనకు దూరమయ్యారు. నల్లని వస్త్రాలు ధరించి కుక్కవాహనం మీద తీవ్రమైన ఆయుధాలను ధరించిన స్వామిని ఆరాధిస్తే ఈ లోకంలో పొందలేనిది లేదు. అంత్యాదశలో కైలాస ప్రాప్తి పొందవచ్చు. కాల స్వరూపుడైన స్వామి కనుక ఆరాధన వలన జీవితంలో వచ్చే గ్రహదోషాలు, గోచార దోషాలు, శని గ్రహ ఇబ్బందులు అన్నింటిని తొలగించుకోవచ్చు. ఇబ్బందులను తట్టుకొనగలిగితే శక్తి లభిస్తుంది.

దేవతలకు, ఋషులకు సర్వోత్తముడైన దేవుడెవరు అని సందేహము కలిగి వేదాలను ప్రార్థించారు. సృష్టిని ఉదయింపచేసి, వృద్ధి చేసి, లయము చేయగలిగిన పరమశివుడే సర్వోత్తముడైన దేవుడని వేదములు తెల్పినవి. కానీ! బ్రహ్మ అంగీకరించలేదు. ఓంకారము పురుష రూపంలో సాక్షాత్కరించి "శంకరుడే సర్వాధికుడు అని తెలియజేశాడు. బ్రహ్మ యొక్క తిరస్కారాన్ని చూసి శివుని తామో రూపుడైన రుద్రుడు ఆవిర్భవించి బ్రహ్మ యొక్క పంచమ శిరస్సును ఖండించాడు. ఆ శిరస్సు రుద్రుని చేతికి అతుక్కున్నది. బ్రహ్మ హత్యా ఫలితము వలన రుద్రునకు భైరవత్వము ప్రాప్తించింది. ఆ కాపాలాన్ని ధరించి, భిక్షాటన చేస్తూ...... కాలభైరవుడు లోక సంచారము చేస్తూ గంగాతీరములోని కపాల మోచన తీర్థములో స్నానము చేయగా ఆ కపాలము విడిపోయింది. బదరీ క్షేత్రంలో కూడా బ్రహ్మ కపాలం అని పిలవబడే ఒక స్థానం ఉన్నది.

శైవ శాక్తేయ మంత్రాలను సాధించటానికి భైరవుని అనుగ్రహము పొందాలి. చాలా మంది మేము కాశీకి వెళ్ళలేక పోతున్నాము అనుకుంటారు. అటువంటి వారందరికీ కాలభైరవుని అనుగ్రహము, అనుమతి కావాలి. భైరవుని అనుమతి లేనిదే కాశీలోకి ఎవ్వరు ప్రవేశించలేరు. విఘ్నములు తొలగించేవాడు విఘ్న వినాయకుడు రక్షణ సేవా ఇచ్చేవాడు కాలభైరవుడు, భయమును దూరం చేసే వాడు కాలభైరవుడు. కలియుగంలో చండి గణపతి, కాలభైరవుడు శీఘ్ర సిద్ధిని, శీఘ్ర ఫలితాలను ఇస్తారు.

"భైరవ" శబ్దంలో భ,ర,వ అను మూడు అక్షరాలు విశ్వాసాన్ని సృష్టించి, పాలించి, సంహరించే స్వామియే కాలభైరవుడు. భైరవ భక్తులు దీర్ఘాయువును, విద్యను, యశస్సును పొంది ధర్మవర్తనులు అగుదురు. ముఖ్యంగా ఏలిననాటి శని ప్రభావము నిర్మూలనకు కాలభైరవ ఉపాసన ఎంతో శ్రేష్ఠము.

చాలా కొద్ది సమయంలోనే అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామిని ఆరాధిస్తే అత్యధిక ఫలాన్ని పొందవచ్చును. మానవ జన్మ పొంది, దుఃఖాలు అనుభవిస్తూ.. ఉంటాము. వాటిని కాలభైరవ సాధనతో తొలగించుకోవచ్చును. ఆత్మరక్షణకోసం, ఉపమృత్యు దోష నివారణ కోసం కాలభైరవ సాధన ఎంతో ఉపయోగం, గ్రహ బాధలు, ప్రయోగములు, భూత ప్రేత పిశాచాల బాధల నుండి బయటపడవచ్చును.

## విష్ణు మానస పుత్రుడు– రావణ బ్రహ్మ

ఎంత గొప్పవాడైనా ఒక్క తప్పు చేస్తే ఆ తప్పుకు వచ్చిన ప్రచారం అపఖ్యాతి ఇతర మంచి లక్షణాలు రావు. సీతను అపహరించి తెచ్చి లంకలో పెట్టి లంకకు ముప్పు తెచ్చాడు. వంశం తానూ తన ఆశ్రిత జాతి–యావత్ లంకా సామ్రాజ్యం– రామబాణాగ్నిజ్వాలలో ఆహుతి అయిపోయింది. ఆ ఒక్క ఘోర తప్పిదం మినహా పురాణ ప్రముఖుల్లో గొప్పగా ఎంచదగిన లక్షణాలు ఎన్నో రావణ బ్రహ్మలో ఉన్నాయి. సమస్త ధర్మశాస్త్రాలు, జ్యోతిష వాస్తు మంత్ర, తర్క, తత్వ, నృత్య సంగీత, సాహిత్య, కళలు ఈ రావణునికి సొంతం. అద్భుతమైన లంకాపట్టణ – వాస్తు వైభోగం, అష్టైశ్వర్యములు, అష్టభోగములు– సుందరకాండలో సుస్పష్టం. ఆంజనేయుడు లంకాపట్టణ వాస్తు బలాన్ని కూల్చాడు. సమస్త శాస్త్రాలలో సాటిలేని మేటి

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పండితుడు రావణ బ్రహ్మ. ప్రేగులతో నరాలను పెనవేసి, నాదం వినిపించిన ఘనాపాటి. నిత్య శతకోటి లింగార్చనా దురంధరుడు. సాక్షాత్తూ పరమశివుని ఆత్మలిం గాన్ని పొంది
" రావణ" బిరుదును పరమేశ్వరుని ముఖత: పొందిన ధన్య సన్మానితుడు. సాక్షాత్తు పరమేశ్వరుడే బిరుదు ప్రదానం చేస్తే వాని గొప్పతనం వర్ణించనెవరికి సాధ్యం? మృత్యువును కోరి రావణుడు సీతను అపహరించాడు. నిత్యం శివార్చనతో పాటు శ్రీమన్నారాయణుని స్మరించి, పూజించే వాడు. శోభాయమానమైన విష్ణు విగ్రహం రావణుని ఆంతరంగిక మందిరంలో నిత్యపూజలతో రాజోపచారాలతో నొప్పి యుండెడిది. పైకి మాత్రం నారాయణ ద్వేషం-దూషణలు, ఆంతరంగిక విష్ణుభక్తి. అందుచేతనే మహత్తరమైన రామబాణంతో అసువులు బాసి శ్రీ మన్నారాయణునిలో ఐక్యం అయ్యాడు. " పౌలస్త్య హృదయం" అను రావణ బ్రహ్మ ఆత్మకథలో-మండోదరి వేదనాధ్యాయములో రావణ బ్రహ్మ విష్ణు భక్తి పూజ, తెలియజేయబడింది. తన భర్తకు విష్ణుద్వేషం లేదని గ్రహించి, ఆశ్చర్యపడి, మనస్సులోనే ఆనందించింది. మండోదరి మంచి విజ్ఞానం, విద్వత్తు ఎక్కడున్నా మెచ్చుకోవలసిందే. చేతనయి ఆచరించగలిగితే మరింత మంచిది. రావణబ్రహ్మ పరాక్రమం, తపోనిష్ఠ, పాండిత్యం, పరిపాలనా దక్షత. హిమాలయ శిఖరాలకన్నా ఎంతో ఉన్నతమైనవి. పరస్త్రీల యందు ఆసక్తి కలిగిన భ్రష్టులందరూ రావణునితో పోల్చదగిన వారు కారు. ఇహంలో శివుని మెప్పించి పరంలో కేశవుడిని చేరుకున్న పౌలస్త్య బ్రహ్మ (రావణ బ్రహ్మ)తో పరస్త్రీ కాముకులను పోల్చడం వారిని ప్రోత్సహించడమే అవుతుంది. లేని గొప్పదనాన్ని వారికి ఆపాదించినట్లే అవుతుంది.

**రుద్రాభిషేకం అంటే శివునికి చేసేది -**
**హరిద్రాభిషేకం అంటే విష్ణువుకు చేసేది. కర్మ మూడు విధములు**

1) సంచితము (పూర్వజన్మలో చేసింది).
2) ప్రారబ్ధము (జన్మమకృతంగా వచ్చినది)
3) ఆగామి (ఈ జన్మలో చేసిన వాటిననుసరించి వచ్చినది)

ఉదయం పాలు సాయంత్రం అభిషేకానికి పనికిరావు. ఉదయం తీసిన పాలను ఉదయమే ఉపయోగించాలి. సాయంత్రం తీసిన పాలను సాయంత్రమే ఉపయోగించాలి. మరుసటి దినములకు పనికిరావు.

## శనైశ్చర గ్రహ - దోష నివారణ

**శనిగ్రహ దోష నివారణకు** - 19 వేలు జపము, నువ్వులు, నల్లని వస్త్రము దానము చేయవలెను. తైలాభిషేకము చేయించాలి. మందపల్లి, సింగణాపురము వంటి క్షేత్రములను సందర్శించాలి. క్షేత్ర ధర్మమును బట్టి కార్యక్రమములు చేయాలి. వృద్ధులు, పిల్లలు, స్త్రీల పట్ల, శునకముల పట్ల దయతో వ్యవహరించాలి. శనిగ్రహ దోషము ఉపశమిస్తుంది.

## నాగ సిందూరం

పవిత్రత-ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ. స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. జ్ఞాపకశక్తి, వర్చస్సు కలుగుతుంది. అసూయపరమైన కంటి దృష్టి నుండి నాగ సిందూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది. ఈ నాగ సిందూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవునెయ్యితో హోమం చేసి నాగ సిందూరంతో మిశ్రమం చేస్తారు.

## అష్టమూలికా తైలం

అష్టమూలికా తైలము దీపారాధనకు ఉపయోగించు తైలము. ఈ తైలము దీపారాధనకు శ్రేష్ఠమైనది. లక్ష్మీతామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీ మారేడు మొదలగు పవిత్ర సుగంధ వృక్షముల నుండి తైలము తీసి దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయడం ద్వారా ఈ అష్టమూలికా తైలమును తయారు చేస్తారు. ఈ తైలాన్ని తయారు చేయడానికి మంచి రోజు, తిథి, నక్షత్రము, వారం, యోగం చూసి ఈ తైలాన్ని మిశ్రితం చేయడం జరుగుతుంది. సర్వదేవతా ప్రీతికరమైన ఈ పవిత్ర తైలము నిత్య దీపారాధనకు అత్యంత శ్రేష్ఠమైనది. అష్టమూలికా తైలముతో దీపారాధన చేసి అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురుగాక. ఈ తైలము కాంతి ప్రత్యేకత కలిగి ఉంటుంది. రేడియేషన్ నుండి రక్షణ కలిగిస్తుంది. ఇది యాంటీరేడియేషన్.




**పడమటి వాయువ్య శివాలయము**


**పడమటి వాయువ్య శివాలయాన్ని సందర్శించండి. తెనాలి దగ్గర చిలుమూరులో, గుంటూరు మల్లికార్జున పేటలోను, అమరావతి రోడ్‌లోను, ఈ పడమటి వాయువ్య శివాలయం కలదు. ఇది అత్యంత శక్తివంతమైనది.**

**- ములుగు సిద్ధాంతి**



**వివాహం చేసేటప్పుడు వధూవరుల జాతకం పరిశీలించడం చాలా అవసరం. ఈ జాతకాలను అనుసరించే బార్యాభర్తల మధ్య అనుబంధం, ఆప్యాయతలు, సంతానప్రాప్తి ఇలాంటివన్నీ జరుగుతాయి. వధూవరుల జాతకాలు పరిశీలించి ములుగు శివజ్యోతి గారు (ములుగు సిద్ధాంతిగారి అమ్మాయి) మీకు మంచి సలహాలు ఇవ్వగలరు. వివాహం జరిగిన పదహారురోజుల పండగలోపు శ్రీశైలంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిపించండి. తిరుపతిలో శ్రీనివాస కళ్యాణం జరిపించండి.**

## వ్యవసాయ పనులు ప్రారంభానికి



పంచమి – సప్తమి – దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు మంచివి.

కందులు, రాగులు, జొన్నపంటల పనులకు త్రయోదశి మంగళవారం మంచిది.

విత్తనములు నాటుటకు, చల్లుటకు, వరి నారు వేయుటకు విదియ, తదియ, సప్తమి, దశమి తిథులు మంచివి. పుష్యమి, పునర్వసు, పూర్వాభాద్ర, ఉత్తరఫల్గుణి, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం నక్షత్రాలు యోగ్యమైనవి. ఏకాదశి వరి నాట్లకు మంచిదికాదు. ద్వాదశి, షష్ఠి, అష్టమి పొగాకు మిరపపంటలకు మంచిది. హస్త, ఆశ్లేష, శ్రవణా నక్షత్రాలు వరి సాగుకు మంచిది. ఆరుద్ర నక్షత్రం మినుముల పంటకు యోగ్యము. విశాఖ, స్వాతి, అనూరాధ పునర్వసు, రేవతి, ఉత్తరాభాద్ర, పసుపు పంటకు మంచిది. పుబ్బ నక్షత్రం, నువ్వుల పంటకు మంచిది. కూరగాయలు పండించడానికి మూల, హస్త, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, అనూరాధ, ధనిష్ఠ, భరణి మంచి నక్షత్రాలు. అశ్వనీ, మాఘ, ఆరుద్రా నక్షత్రాలు ఔషధ సంబంధమైన మొక్కల సాగుకు మంచిది. ఉత్తరాభాద్ర, పుష్యమి, రేవతి నక్షత్రములు గోంగూర, తోటకూర, కొబ్బరి, అరటి మొక్కల సాగుకు మంచిది. అశ్వనీ, స్వాతి అనూరాధ, హస్తా నక్షత్రములు నిమ్మ, దానిమ్మ, నారింజ, మక్క, కాకర, దొండ, తమలపాకు పంటలకు ఉత్తమము. పునర్వసు, పుష్యమి, అనూరాధ, స్వాతి నక్షత్రములతో కూడిన గురువారము మామిడి తోటకు ఉత్తమము. నారింజ, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ఉల్లి, వెల్లుల్లి పంటలకు పౌర్ణమి, పాడ్యమి, దశమి, సప్తమి. హస్త, పుష్యమి, ఉత్తరాభాద్ర, శ్రవణము, బుధ, గురు, శని వారములు మంచివి. ప్రొద్దుతిరుగుడు చెట్ల పెంపకానికి కృత్తికా నక్షత్రము యోగ్యమైనది. ద్రాక్షపంటకు హస్త, అనూరాధ, పుష్యమి, అశ్వని, బుధ, గురు, శనివారములు మంచివి. అల్లము, కరివేపాకు, బెండ, కస్తూరి, అశ్వగంధి, గోరింటాకు, నేల గుమ్మడి, మునగ, రేగు పంటలకు మంచిది. విప్ప, తాటి, ఈతచెట్టు, సంపెంగ, కుక్కగొడుగులు, దాల్చినచెక్క, లవంగములు, గంజాయి (అనుమతింపబడినచో) మొదలైన వాటికి చవితి మంగళవారము, అష్టమి శనివారము, ఆదివారము, అమావాస్య పౌర్ణమి సోమవారము శ్రేష్ఠమైనవి.

గంజాయి నిషేధపు పంట. చట్ట నిబద్ధత అనుసరించి అనుమతించినచో అను పదప్రయోగము ఇందువల్లనే చెప్పబడినది. గంజాయి పంట విషముష్టి, నాగముష్టి, జిల్లేడు, తుమ్మ, గంధపు చెట్లు వందలాది ఫలపుష్ప ఔషధవృష్టి, ఆహార తామసిక, రాజసిక, సాత్విక, మనోహర, సుగంధ, మోహన, మన్మధ, వికార, మత్తు సంబంధిత సమస్త గుణములు కలిగిన వివిధ వృక్షఫల దాన్య జాతుల పంటలు వాటికి అనుకూల ప్రతికూల కాలములు. జ్యోతిష్యశాస్త్ర ముహూర్త సమయ బేధములననుసరించి వివరించబడి కొన్ని తెలియజేయబడినవి.

**మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు ములుగు శివజ్యోతిగారు (ములుగు సిద్ధాంతిగారి అమ్మాయి) ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం చాలు. పూర్తి వివరాల కోసం mulugu.comలో కాని క్రింది ఉన్న నెంబర్లుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగలరు.**

## శక్తి తైలం

రాజులు అరణ్యాలలో వేటాడేటప్పుడు శారీరక, కండర, కీళ్ళనొప్పులు ఉపశమించడానికి, అలసట తగ్గటానికి శక్తితైలమును మర్దన చేసేవారు. ఈ విషయం సామాన్యులకు అందుబాటులో లేకుండా అప్పటి వైద్యులు జాగ్రత్త వహించారు. ఎందుకంటే ఈ తైలం అందరికీ అందుబాటులో ఉంటే ప్రతివారూ వేటకు బయలుదేరుతారని, అరణ్యాలు, జంతువులు అంతరిస్తాయని గోప్యంగా ఉంచారు. కీళ్ళనొప్పులకు, కండర బాధలకు శక్తితైలం దివ్యౌషధం. అదృష్టవశాత్తు ఈ తైలం ఇప్పుడు అందరికీ అందుబాటులోనే ఉంది. అరణ్యాలే అంతరిస్తున్నాయి. అదే దురదృష్టం.

## కృషియే దైవము

గట్టికృషి గొప్పప్రయత్నము లేకుండా ఎవ్వరూ ఏదీ పొందలేరు. మానవుల కోర్కెలు తీర్చే దేవతలు సైతం క్షీరసముద్రాన్ని మధించిన తరువాతనే అమృతాన్ని పొందగలిగినట్లు కృషివలననే మానవులు మహదైశ్వరాలు పొందగలరు.

## శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి – తిథులలో శ్రేష్ఠి

మార్గశిర మాసంలో షష్ఠి తిథితో కూడి వచ్చేదే సుబ్రహ్మణ్య షష్ఠి, ఈ రోజున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి కష్టాలన్నీ తొలిగిపోయి స్వామి అనుగ్రహంతో సంతానము లేని వారికి సంతానము కలుగుతుందని ప్రతీతి.

## చెడిపోయిన వాళ్ళు సన్యాసులుకారు

ఇష్టంలేని వ్యక్తుల్ని, ఉద్యోగం, చదువూ లేనివాళ్ళని సన్నాసి వెధవ, సన్నాసి మొహం ఇక నీ జీవితం బాగుపడదు. పెళ్ళి కూడా కాదు. ఇక సన్నాసుల్లో చేరు. ఇదే నిత్యం మన పరిశీలనలో సన్యాసికి ఇస్తున్న విలువ. ఈ భూమండలం మొత్తం పాలించే చక్రవర్తి సమానుడైన వాని జాతకంలో గ్రహస్థితికి సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్నాసి జాతకంలో గ్రహస్థితికి సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్నాసి జాతకంలో ఉంటుంది. రాజ సమానమైన ఉన్నత గ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది. రాజ సమానమైన ఉన్నతగ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది. అంతేగాని చెడిపోయిన, దుర్యోగమైన గ్రహస్థితికి సన్యాసులు ప్రతిరూపం కాదు. మోక్ష సామ్రాజ్యాన్ని అధిరోహించగల గొప్ప గ్రహస్థితి సన్యాసి జాతకంలో ఉంటుంది.

– పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## తెలుసుకోవలసిన ఆధ్యాత్మిక భాష్యాలు



F తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.
F కండబలముకన్నా బుద్ధిబలము గొప్పది.
F పండితులకు కీర్తికాంక్ష అధికంగా ఉంటుంది.
F సాధన లేకుండా సంగీతం-ప్రజ్ఞలేకుండా కీర్తి కలగవు.
F ఆత్మబుద్ధి సుఖమును-పరబుద్ధి చేటును కలిగిస్తాయి.
F ఎవరు ఎట్టి ప్రయత్నము చేయుదురో వారికి అట్టి ఫలితమే లభించును.
F పూర్వజన్మ సుకృతం కలవారికే లలిత కళలు అబ్బుతాయి.
F పాపపుణ్యములే సుఖ దుఃఖములకు మూలము.
F దాన ధర్మములు చేయువారికి-కీర్తి త్వరితగతిన లభిస్తుంది.
F మేరుపర్వతం కన్నా బాధ్యతలు బరువైనవి.
F పుస్తకపఠనానికన్నా అనుభవ జ్ఞానమే గొప్పది.
F వర్తమానంలో శ్రమించే వారికి భవిష్యత్తు సుఖవంతంగా ఉంటుంది.
F వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.
F కొండకంటే నింద బరువైంది.
F స్త్రీలను గౌరవించు వారి ఇంట సంపదలు వృద్ధిచెందుతాయి.
F అన్ని సంపదలకన్నా ఆరోగ్యము ఎంతో ముఖ్యమైనది.
F ఎవ్వరి మనస్సు నొప్పించని వాడు ధన్యుడు.
F విద్య వల్లనే మానవుడు గౌరవింపబడుతున్నాడు.
F న్యాయముగా ఆర్జించిన ధనమే నిలకడగా నిలుస్తుంది.
F బ్రాహ్మణ క్షత్రియులు వడ్డీవ్యాపారం చేయరాదు.
F మృత్యువు కన్నా వ్యసనమునకే మానవులు భయపడాలి.
F అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు.
F భోజనము చేసిన తరువాత స్నానము చేయకూడదు.
F గోభూదానముల కన్నా విద్యాదానం గొప్పది.
F క్రమ పద్ధతిగా ప్రాణాయామం చేయడం వలన ఆయుర్వృద్ధి కలుగుతుంది.
F బ్రహ్మ జ్ఞానానికి కర్మఫలము అంటదు.
F చిత్తశుద్ధి లేక చేయు దానములు ఫలించవు.
F వృధాగా కాలము గడుపు వాడు వ్యర్థుడు
F కామముతో సమానమైన వ్యాధి మరొకటి లేదు.
F ఆశను జయించిన వాడు సర్వమునూ జయించినట్లే.
F ఆపదలలో ఆదుకొను వాడే నిజమైన మిత్రుడు.
F ఎన్ని కష్టములు వచ్చినా ఆత్మసాక్షికి విరుద్ధముగా పోరాదు.
F అందరిలోని మంచిని గుర్తించు
F అన్ని వ్రతములలోకి అహింస గొప్పది.
F అన్ని ధర్మములలోకి స్వధర్మాచరణమే ముఖ్యమైనది.
F కలహ మూలకారణము ఈర్ష్యయే అవుతున్నది.
F భగవత్ సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు.
F ప్రయత్నశీలికి మాత్రమే భగవత్ సహాయం లభిస్తుంది.
F దేశకాలాదులననుసరించి ధర్మ స్వరూపము మారుతూ ఉంటుంది.
F మౌనమనే ఆయుధంతో కలహాన్ని జయించవచ్చు.
F అప్పులేని వాడు నిజమైన పొదుపరి
F సద్గుణములు కలిగి ఉండటమే మహదైశ్వర్యము.
F నలుగురికి పంచి తాను తినవలసినది ప్రసాదం.
F సంతోషమును నలుగురితో పంచుకొనవలెను.
F రావిచెట్టుకు ఏడుసార్లు ప్రదక్షిణ చేయడం మంచిది.
F భగవంతుని స్మరించిన క్షణములే అమృత ఘడియలు.
F తల్లిదండ్రులను విడనాడిన వాడు గొప్ప పాపి.
F లోకమున ధర్మార్జితమైన కీర్తి మాత్రమే శాశ్వతమైనది.
F ధర్మము నీడలో మెలిగేవారికి ఓటమి ఉండదు.
F ప్రతిఫలాపేక్ష లేక సహాయ పడువాడే నిజమైన మిత్రుడు.
F ప్రపంచమున అన్నిటికన్నా చంచలమైనది మనస్సు.
F అన్నిటికన్నా నిత్యనూతనంగా ఉండేది ఆశ.
F ధర్మశీలుడు, సంతృప్తిపరుడు ఎన్నడూ ఎవరికి భయపడడు.
F కత్తి యుద్ధము కన్నా-వాగ్వివాదము వల్లనే కష్టనష్టములు ఎక్కువ.
F జ్ఞానికి ఎన్నడూ చింత ఉండదు.
F కార్యసాధకుడికి ఆరంభ శూరత్వము కూడదు.
F ధనసంపదనైనను వీడవచ్చు కాని ఆత్మ గౌరవమును వీడరాదు.
F ఎదుటి వారిని యాచించనంతవరకే కీర్తి స్థిరముగా ఉంటుంది.
F పరోపకార బుద్ధిలేని వాడు భూమికి భారము.
F అహంభావము అగ్నికన్నా ప్రమాదమైనది. వివేకమును సైతం దహించి వేస్తుంది.
F శ్రేయస్సు కోరువాడు కృతఘ్నున్ని వెనువెంటనే వదిలి వేయాలి.

* * * *

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## సాలగ్రామములు - శక్తులు ఎటువంటివి ?

సాలగ్రామశిల దగ్గరలో రామాయణ, భారత, భాగవతము చదవటం వల్ల మీ పిల్లలతో పాటు వారి పిల్లలకి కూడా డబ్బుతోపాటు కీర్తి లభిస్తుంది. సాలగ్రామ శిలపై శిలాత్యకమైనటువంటి కుంకుమనుగాని, చందనముగాని రోజు పెట్టుకునేవారు ధన్యజీవులు మోక్షమునకు అర్హులు. సాలగ్రామశిల పూజ తర్వాత అదే ప్రదేశంలో భాగవతము చదివితే భక్తి, ముక్తి, శక్తులతో అనుకున్నది సాధించగలుగుతారు. సాలగ్రామ శిలపూజ ఫలితం బద్రినాథ్ దర్శించినంత పుణ్యఫలము.

గతజన్మపాపముల నుంచి విముక్తి... ఈ కలియుగమున భగవంతుడు ఆ శ్రీమహావిష్ణువు మనకిచ్చిన వరం సాలగ్రామము. గృహ సంబంధిత దేవతార్చనలో సాలగ్రామ పూజ చేయుటవల్ల అనేక ఇంటి దోషాలు పోతాయి. తెలిసో తెలియకో చేసిన తప్పులు పోతాయి.

## పంచమహా పాతకములు అంటే ఏమిటి ?

1. బంగారం దొంగలించడం, 2. సురాపానం, 3. బ్రహ్మహత్య, 4. గురుపత్నితో సంగమం, 5. ఈ పాపాలు చేసిన వారితో మైత్రి అనేవి పంచమహాపాతకాలు. మరొక విధానసరించి 1. బ్రహ్మహత్య, 2.భ్రూణహత్య, 3. బాలహత్య, 4. గోహత్య, 5. స్త్రీ హత్య అనేవి పంచమహాపాతకాలుగా పరిగణింప బడుతున్నాయి.

## ప్రసాదం అంటే ఏమిటి ? ప్రసాదాన్ని విక్రయించడం ధర్మమా ?

ప్రసాదం అంటే అనుగ్రహం అని అర్థం.దేవాలయాలలో దేవునికి నివేదించిన భోజ్యపదార్థాలను గూడా భక్తులకిచ్చేటప్పుడు ప్రసాదం అంటారు. సాధారణ పరిస్థితులలో అయితే ప్రసాదాలను విక్రయించడం తగదు. కాని అసాధారణ పరిస్థితులలో ధర్మాధర్మాలు కొంత మార్పుకులోను కాక తప్పదు. వేలు, లక్షల సంఖ్యలో భక్తులు గుడికివచ్చి ప్రసాదం కావాలని అదికూడా తమ బంధుమిత్రులకు పంచడానికి సైతం సరిపడేటట్లు ఎక్కువ పరిమాణంలో కావాలనీ కోరుకునేటప్పుడు, కోట్లు వెచ్చించి ఉచితంగా ప్రసాదం పంచడం సాధ్యం కానిపని. అట్టి పరిస్థితులలో భక్తుల కోరిక మేరకు చేసే ప్రసాద విక్రయం ధర్మమనే భావించాలి.

## శ్రాద్ధం పెట్టే ప్రదేశాన్ని ఎలా ఎంచుకోవాలి ?

దక్షిణ దిక్కు పల్లంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన ప్రదేశంలో గోవు పేడతో అలకాలి. పరిసరాల్లో గడ్డి గాదా లేకుండా చూసుకోవాలి. శ్రాద్ధం ఇంట్లో పెడితే ఎనిమిది రెట్లు ఫలితం కనబడుతుంది. అలా కాకుండా పుణ్యక్షేత్రాల్లోనూ, తీర్థాల్లోనూ పెట్టాలనుకుంటే కురుక్షేత్రములోనూ, గయలోనూ, గంగాతీర పరిసర ప్రాంతాల్లోనూ, సరస్వతీతీర్థంలోనూ, ప్రభాస తీర్థమూ, పుష్కరక్షేత్రములు పెట్టవచ్చును. ఇది అధిక ఫలం.

## దేవతా మూర్తులనుంచు క్రమము

హిందూమతమునందలి ఆది శంకరాచార్య ప్రవచించిన విధముగా ప్రతిరోజూ ఎల్లవారలూ పంచాయతన సిద్ధాస్త ప్రకారము దేవుని పూజించవలెను. 1. శ్రీమహావిష్ణువు, 2. పరమేశ్వరుడు, 3. సూర్యుడు, 4. మహాగణపతి, 5. మహాశక్తి అను ఐదుగురు దేవతలను పంచాయతనం అందురు. ఇష్టదైవమును బట్టి పంచదైవములను ఉంచవలసిన క్రమము ఏర్పర్చుకొనవలసిన ఉండును.

## అర్ఘ్యము

సిద్ధగంధము, పూలు, అక్షింతలు, వీటిని నీటియందు కలిపి ఈ నీటిని శంఖమునందు పోసి పూజా సమయమున దైవమునకు అర్ఘ్యమునిచ్చిన ఎడల సప్తవేలా వలయుత వసుంధరను దానమిచ్చిన ఫలితము కలుగును.

## స్నానము

తులసి ఆకులు కలిపిన నీటితో దైవమును స్నానము చేయించిన గొప్ప కీర్తి చేకూరును. అక్షింతలు, పూలు కలిపిన నీటిని శంఖములో పోసి స్నానము చేయించిన పాపములు నశించి పుణ్యము హెచ్చును. గంధము కలిపిన నీటితో మోక్షము, స్నాన సమయమునందు చేగంట మ్రోగించిన కౌవల్యము సిద్ధించును. మహాతీర్థం పొడితో అభిషేకం గొప్పది.

## దీపస్థానము

పూజామందిరమునకు ఈశాన్య భాగమున దీపమునుంచిన ఎడల శ్రేష్ఠత్వము, అగ్నేయమున, తేజోవృద్ధి, తూర్పు, ఆరోగ్య భాగ్యములు, ఉత్తరము, ధనధాన్య సంపద కలుగును. నాలుగు మూలాల యందు దీపము ఉంచిన యడల సకల సౌభాగ్యములు సర్వసంపదలు పెంపొందును. మూడు వత్తులతో దీపారాధన సకల శుభములకు ఐదు వత్తులతో భోగభాగ్యములు చేకూరును. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన ఐశ్వర్యప్రాప్తి, ఆరోగ్యప్రాప్తి, వస్త్రప్రాప్తి, జ్ఞానప్రాప్తి, సర్వకార్య జయము, పదవీప్రాప్తి కలుగును.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro